కర్నూలు । నంద్యాల
వార్త
22 ఫిబ్రవరి 2023 బుధవారం పేజీలు 4

# శ్రీశైలం దేవస్థానంకు భూమి అప్పగింతకు సిద్ధం :డి.ఎఫ్.ఓ

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త** శ్రీశైలం దేవస్థానంకు,అటవిశాఖకు నడుమ ఎన్నో ఏండ్ల తరబడి ఉన్నా భూ వివాదంకు తెరపడనున్నట్లు ఆత్మకూరు అటవిశాఖ డిప్యూటి డైరక్టర్ ప్రాజెక్టు టైగర్ అలెన్ చాంగ్ టెరాన్ ఐ.ఎఫ్.ఎస్ లు మంగళవారంనాడు తెలిపారు.కాగా సుండిపెంట అటవిశాఖ అతిది గృహంలో విలేఖర్లతో శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న,అటవిశాఖ డి.ఎఫ్.ఓలు సంయుక్తంగా మాట్లాడారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మొహన్‌రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారయణ,రెవిన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావుల సమక్షంలో ఏండ్ల తరబడి పెండింగులో ఉన్నా సుమారు 4500 ఎకరాల భూమి గురించి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న మాట్లాడుతూ దేవస్థానం అబివృద్ది జరగాలంటే భూమి అవసరం అవుతుందని రికార్డులను పరిశీలించి ఏడి ల్యాబ్ సర్వే నిర్వహించమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఒక నెల రోజుల్లోనే సర్వేను పూర్తి చేసి సంపూర్ణంగా అనుకున్నంతలోనే మూడు టీంలు పనిచేసి పూర్తిచేయడం జరిగిందన్నారు.సర్వే పూర్తి అయిన అనంతరం ఓ మీటింగు కూడా జరుపుకోవడం అందరు కలసి సంతకాలు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా మంత్రి ఒకే మాట చేప్పారు అంతా ఫైనల్ అయిన తరువాత ఒక వారంలో ఆర్డర్ తెచ్చుకోమని చెప్పారు తదుపరి సంతకం పెడతానని చెప్పారన్నారు.ముందు ముందు రోజుల్లో కూడా ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూసుకోమని తెలిపినట్లు చెప్పారు.దేవస్థానం అబివృద్దిలో బాగంగా సాక్షిగణపతి వద్ద 50 ఎకరాల్లో పార్కింగ్ ప్లేసులను,హటకేశ్వరం వద్ద తిరుమల తరహాలో టోల్‌గెట్ ఏర్పాటుకు ఆలోచనలు చేయడం జరుగుతుందని అన్నారు.దేవస్థానం అబివృద్దికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికి,శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి,చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,మరియు అటవిశాఖ అదికారులకు, దేవస్థానం సిబ్బందికి తదితరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఇంజనీర్ నిర్లక్ష్యం..!

- ప్రభుత్వ నిధులు వృథా
- సరైన అవగాహన లేక చేపట్టిన నిర్మాణ పనులు
- ఉన్నతాధికారుల రాకతో మారిన వైనం
- ఆలస్యంగా వెలుగుచూసిన అదనపు తరగతుల నిర్మాణ పనులు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం చేపట్టిన ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మనబడి నాడు-నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలను మార్చేసింది.దీని ద్వారా ప్రతి పాఠశాలలోను అత్యాధునిక పరికరాలను ఏర్పాటుచేసి ప్రతి పాఠశాలలోను ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకుని వచ్చి ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపే విధంగా తీసుకురావడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది.నాడు-నేడు పనుల నిర్మాణం కోసం,వాటి పర్యవేక్షణ కోసం ఇంజనీర్ అధికారులను నియమించింది.ఇప్పటికే మనబడి నాడు-నేడు పనులు పూర్తిచేసుకుని ఫేస్-2 పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పనుల నిర్మాణంలో కొంత మంది అధికారులకు సర్గైన అవగాహనలేక ప్రభుత్వ ఆశయాలను నీరుగారుస్తున్నారు.



**అవుకు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** అవుక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మనబడి నాడు-నేడు ఫేస్-2 కింద రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు రూ.22లక్షల నిధులు మంజూరైనట్లు అధికారులు చెబుతున్నారు.దీని కోసం ఇంజనీరింగ్ అధికారులు పాఠశాల భవనం పై అదనపు గదులను నిర్మించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకుని పాఠశాల భవనం శ్లాబుకు పెద్ద పెద్ద రంధ్రాలను చేసి పిల్లర్లను నిర్మించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు.అయితే గతనెలలో సంబంధిత ఉన్నతాధికారి నాడు-నేడు పనుల పరిశీలనలో భాగంగా అవుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి ఈ భవనం పై నిర్మాణ పనులు ఎలా చేపడతారంటూ సంబంధిత ఏఈని నిలదీసి భవనం పై నిర్మాణ పనులను చేపట్టడం శ్రేయస్కరంకాదని ఇక్కడ పనులు ఆపివేసి మరియొక చోట అదనపు తరగతి గదుల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు.ఎలాంటి అవగాహనలేకుండా నిర్మాణ పనులను చేపట్టి ప్రభుత్వ నిధులను వృధా చేస్తున్నారంటూ పలువురు ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు.ఉన్నతాధికారులు వచ్చి అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేరొకచోట చేపట్టాలని ఆదేశించకపోయి ఉంటే రాబోయే కాలంలో ఏ సమయంలో ఎలాంటి అనర్థాలు జరుగునో అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడంతో సంబంధిత అధికారులు గుట్టుచప్పుడు కాకుండా శ్లాబుకు వేసిన రంధ్రాలను పూడ్చివేశారు.మండలంలో ఇలాంటివి ఇంకా ఎక్కడైనా జరుగుతాయెమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# కమనీయం మల్లన్న పుష్పోత్సవం..!

- అశ్వవాహనంపై శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులు
- నేటితో ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** మహాశివరాత్రిని పురస్కరించుకోని ఫ్రిబవరి 11 నుండి 21 వ తేది వరకు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి.ఈ ఉత్సవాలల్లో బాగంగా ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి. అశ్వవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:-ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా మంగళవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్స వమూర్తులను అశ్వవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడ్డాయి.తరువాత ఆలయ ప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది.

**పుష్పోత్సవం -శయనోత్సవం:** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడింది.ఈ పుష్పోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లను పసుపు చేమంతి,తెలుపు చేమంతి నీలం చేమంతి, ఎర్రగులాబీలు,పసుపు గులాబీలు తదితర 21 రకాల పుష్పాలతో విశేషంగా ఆర్పించడం జరిగింది.తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవను నిర్వహించి శయనోత్సవం జరిపించబడింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న దంపతులు, అర్చకస్వాములు, వేదపండింతులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రగతి తక్కువగా ఉన్న అధికారులపై క్రమశిక్షణ చర్యలు

### ఉపాధి హామి పథకం కింద రోజుకు లక్షమంది హాజరుకావాల్సి ఉండగా కేవలం 43 వేల మంది మాత్రం హాజరు : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద జిల్లాలో రోజుకు లక్షమంది కూలీలు హాజరుకావాల్సి ఉండగా కేవలం 43 వేల మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరుకోకపోతే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో జేసి నిశాంతితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. డోన్, బనగానపల్లె, అవుకు, దొర్నిపాడు, తదితర మండలాల్లో ప్రగతి తక్కువగా ఉందని పేర్కొన్నారు. లేబర్ రిపోర్టు సమీక్షించి రోజువారి నివేదికలు ఇవ్వాలని డ్వామా పిడిని అదేశించారు. జగనన్న లేఅవుట్‌లు ఉగాది నాటికి కేటాయించిన 10,464 ఇళ్ళ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. మిడుతూరు, బ్రహ్మణ కోట్కూరు, గోస్పాడు తదితర మండలాల్లో షిఫ్టింగ్ పోల్స్, నీటి వసతి తదితర అంశాలతో ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. నంద్యాల, బనగానపల్లె, శిరివెళ్ల, బేతంచెర్ల, నందికోట్కూరు, పగిడ్యాల, కొత్తపల్లె తదితర మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఆదాయ కుల ధృవీకరణ సర్వేను వేగవంతం చేయాలని తహాశీల్దార్‌లను అదేశించారు. రక్తహీనత, పోషకాహార లోపాన్ని అధికమించడం అంగన్‌వాడీ కేంద్రాల్లో బరువు, ఎత్తు, తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ఎదుగుదలకు పటిష్ట ప్రణాళిక రూపొందించి ఆమేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ విడత మనబడి నాడు నేడు కింద చేపట్టిన పనులు వేగవంతం చేసి పాఠశాలల సుందరీకరణ మౌలిక వసతులపై దృష్టిసారించాలన్నారు. ఖర్చుచేయని నిధులకు సంబంధించి పూర్తి అయిన పనులకు వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టరు అదేశించారు. బడి బయట వున్న విద్యార్థులను పాఠశాలల్లో చేర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్‌లో జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, డిఇఓ అనురాధ, డ్వామా పిడి రామచంద్రా రెడి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కడప రాజారెడ్డి రాజ్యాంగం అమలు

**కర్నూలు న్యూ సిటీ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా కడప రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బిసి సాధికారత కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ అన్నారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయం దగ్గర విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు గన్నవరం టిడిపి పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తు కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అసెంబ్లీ ఇన్‌చార్జ్ టిజి భరత్, టిడిపి బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, కోడుమూరు ఇన్‌చార్జ్ అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు నరసింహులు యాదవ్, నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, ఎస్సీసెల్ నాయకులు జేమ్స్, రాజు, బిసిసెల్ నాయకులు సత్రం రామకృష్ణ, పరమేష్, పాల్ రాజు, ఐటిడిపి నాయకులు బజారన్న, బిసిసెల్ నాయకులు రాజు యాదవ్, నాగరాజుయాద్, వెంకటేష్ నాయుడు, చంద్రకాంత్, తిరుపాల్‌బాబులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ చట్టం భారతదేశంలో ప్రతిఒక్కరు అనుభవించడానికి కానీ, ఏ వ్యవస్థ అయినా అధికారులైనా చట్టపరంగా నడుచుకోవాలనే ఉద్దేశ్యంతో డా.బిఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని, కడప రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అఫీసుపై వైసీపీ రౌడీమూకలు దాడిచేయడం అమానుషం, ఇది ఒకహేయమైన చర్య అన్నారు. టిడిపి పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో వైసీపీ అఫీసులు ఇటుక ముక్కలు కూడ మిగలకుండా చేసే సత్తా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకుందన్నారు. తెలుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ విలువలతో కూడిన పార్టీగా నడుస్తుందన్నారు. మా నాయకుడు పట్టాభిని వెంటనే విడుదల చేయాలి, ఈచర్యకి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు.



# కోరమాండల్ బాలికా ప్రతిభా పురష్కారానికి విద్యార్థినీలు ఎంపిక

**నందికొట్కూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పూజిత,దీపికలు 9వ తరగతిలో మంచి మార్కులు సాధించారు. కోర్‌మాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్ స్కీంకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజాహుస్సేన్ తెలిపారు. మంగళవారం కర్నూలు సునయన ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ చేతుల మీదుగా ప్రథమ స్థానంలో నిలిచిన పూజితకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన దీపకకు రూ.3500లు నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కె.వి.మహేష్, గ్రోమోర్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారెడ్డి, డి.ఇ.ఓ.డా.వి.రంగారెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ బి.యల్.వరలక్ష్మి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ, విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైసీపీ పార్టీ బలోపేతానికి..
# గృహసారధులు కీలకం

**- మానమ్మకం నువ్వే జగనన్న..**

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, విజయానికి గృహసారధులు ముఖ్య భూమిక పోషించాలని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైయస్ఆర్ కళ్యాణమండపంలో నంద్యాల పట్టణం, నియోజకవర్గ గృహసారధులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. గృహసారధులకు దిశ నిర్దేశం బాధ్యతలు తదితర అంశాలపై ఆయన విశ్లేషణంగా వివరించారు. మానమ్మకం జగన్ అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రజల్లో వైయస్ఆర్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వైసీపీ పార్టీపై మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించేందుకు గృహసారధులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. జగనన్న పథకాలపై ఒక అడుగు ముందుకు వేస్తే మరో రెండు అడుగులు ముందుకు వేస్తు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండేవిధంగా వివరించాలని తెలిపారు. మరోసారి ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. సమాజశ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుంటే చూసి ఓర్వలేక తెదేపా నాయకులు విష ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టరు సునీత అమృతరాజ్, రాష్ట్ర ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు డా.శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కో-అప్సన్ సభ్యులు దేశం సుధాకర్‌రెడ్డి, జావిద్, అమృతరాజు, శోభారాణి, దేవనగర్ బాష, కృష్ణమోహన్, వైసీపీ నాయకులు, లీగల్‌సెల్ న్యాయవాది ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# దుర్గా భోగేశ్వరస్వామికి అపబృంద స్నానం..!

**- ఘనంగా వసంతోత్సవం, పారువేట, గ్రామోత్సవం**

**గడివేముల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు అయిన మంగళవారంనాడు ఉత్సవ విగ్రహాలను ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారికి అపబృంద స్నానం (చక్రస్నానం), తిరుమంజనం, నాకబలి కార్యక్రమం నిర్వహించారు. అపబృందం స్నానం కార్యక్రమంలో స్థానిక దుర్గా భోగేశ్వరస్వామి ప్రధాన పుష్కరిణిలో అర్చకులు శ్యామ్‌సుందరశర్మ ఆధ్వర్యంలో భక్తులు, యువకుల నడుమ స్వామి అపబృంద స్నానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా వసంతోత్సవం కార్యక్రమంలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. స్వామివారికి తిరుమంజనం, ధూప దీపనైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారువేట, గ్రామోత్సవంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యామ్‌సుందరశర్మ, గిరిధర్ శర్మల ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గడిగరేవుల గ్రామంకు ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంగళవారం నాటితో శ్రీ దుర్గాసమేత భోగేశ్వరస్వామి మాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తిగా ముగిశాయని ఆలయ ప్రధాన అర్చకులు శశ్యసుందర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు శశ్యమ్‌సుందర్శర్మ, గిరిధర్శర్మ, ధర్మకర్తలు, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.





## భగవద్గీత శ్లోకాలను అవలీలగా చెబుతూ..
# ఉర్దూలోకి అనువాదం చేసిన ముస్లిం యువతి..!




**ఆదోని రూరల్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి భగవద్గీత శ్లోకాలను అవపోషణ చేసుకుంది. మతాల సారాంశాన్ని తెలుసుకోవాలనే ఆమె తపన పవిత్ర గ్రంధాలను అధ్యయనం చేయించింది. గీతలోని ప్రతి శ్లోకాన్ని ఉర్దూలోకి అనువదిస్తూ అన్ని మతాల సారాంశం అంతిమంగా ఒకటేనని చెబుతోంది. మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో శ్రీ రామ దేవరు శ్రీ కాశీ విశ్వనాథ స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి 16వ రథోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు ఆమెతో ప్రవచనాలు చెప్పించేందుకు పిలిపించారు. అందులో భాగంగా ఆలయ ధర్మకర్త ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక ద్వారక ఫంక్షన్ హాల్‌లో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరమతం గురించి తెలుసుకోవాలనే ఆలోచన వచ్చిందని అందులో భాగంగానే హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీతపై అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భగవద్గీత ఉర్దూలోకి అనువాదం చేశానని, హిందువుల పవిత్ర గ్రంథం గీత గురించి తెలుసుకోవడానికి ఎవరిని అడిగినా ఒక్కొక్కరు ఒక్కోరకంగా చెప్పడంతో భగవద్గీత పూర్తిగా చదివి ఉర్దూలోకి మార్చాలనుకున్నానన్నారు. మూడుభాషల్లో భగవద్గీతను అన్నింటిని పూర్తిగా చదివి తన వయస్సు వారికి అర్థమయ్యేలా..

# బిణిగేరిలో అంతర్ రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు





**ఆస్పరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలోని సమీప కొండల్లో వెలసిన పంచలింగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్‌రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు, దేవరగట్లు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు సంబరాల కోసం ఇలాంటి పోటీలు నిర్వహిస్తారన్నారు. రైతులను ప్రోత్సహించేందుకే బండలాగుడు పోటీలను ప్రదర్శిస్తారన్నారు. ఈ పోటీలకు 15జతల ఎద్దులు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఎద్దుల యజమానులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. పంచలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఈ పోటీలు గత రెండేళ్లుగా ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. మొదటి బహుమతి గోనెగండ్ల మండలం హెచ్ కైరవాడి లక్ష్మన్న ఎద్దులు 3613అడుగులు లాగి రూ.50వేలను దాత మంత్రి గుమ్మనూరు జయరాం, రెండో బహుమతి కర్నూలుకు చెందిన శివకోటి ఎద్దులు 3585అడుగులు లాగి రూ.40వేలు దాత మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మూడో బహుమతి చిన్ననేలటూరు గ్రామానికి చెందిన కుమారస్వామి ఎద్దులు 3517 అడుగులు లాగి రూ.30వేలు దాతలు జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి సుంకర ఉమాదేవి, రామాంజనే యులు, నాల్గో బహుమతి అనంతపురం గ్రామానికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డి 3381అడుగులు లాగి రూ.20వేలు దాత వై ప్రతాప్ లక్ష్మీకాటన్ మిల్ ఆదోని, ఐదో బహుమతి తానాల గ్రామానికి చెందిన గుండం చిన్నారెడ్డి 3358 అడుగులు లాగి రూ.10 వేలు దాత విజయలక్ష్మి శంకర బండ సర్పంచ్, ఆరో బహుమతి గొంగళి చంద్ర ఎద్దులు 3353అడుగులు లాగి రూ.8వేలు గెలుచుకున్నాయి. సొసైటీ చైర్మన్ గోవర్ధన్, కెడిసిసి జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి, నాయకులు భీమన్న, వెంకటేష్, సోమన్న, మండల కన్వీనర్ పెద్దయ్య, రామాంజనేయులు, సొసైటీ సిఈఓ అశోక్, ఎంపిటిసి రాధాకృష్ణ, ప్రకాష్, కేశవరెడ్డి, సర్పంచ్ వెంకటేష్, చిన్నారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, రాజ్‌కుమార్, ఎంపిటిసిలు నరసప్ప, రహంతుల్లా, సిద్దు, నారాయణ, శ్రీనివాసులు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాలను అవలీలగా చెబుతూ.. ఉర్దూలోకి అనువాదం చేసిన ముస్లిం యువతి..!

**తరువాయి..** ఉర్దూలోకి అనువాదం చేశానన్నారు. మానవత్వమే మనిషి తత్వమని అన్ని మత గ్రంథాలను అధ్యయనం చేయమని తన తండ్రి సూచనతోనే ఇతర మతాల సారాన్ని తెలుసుకునేందుకు నడుం బిగించినట్లు హిబా ఫాతిమా తెలిపారు. మూడు నెలల్లో భగవద్గీతలోని మొత్తం 700శ్లోకాలు, 18అధ్యయనాలను ఆమె ఉర్దూలోకి అధ్యయనం చేశానని శ్లోకాలను ఉర్దూలోకి రాసే సమయంలో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయని ఒక్కో పదానికి అర్థం వెతికేందుకు చాలా సమయం పట్టిందన్నారు. భగవద్గీత-ఖురాన్ రెండు గ్రంథాల్లో ఒకే అర్థం వచ్చిన శ్లోకాలను 500వరకు గుర్తించానని భగవద్గీత చదివే సమయంలో కొన్ని శ్లోకాల తాత్పర్యం ఖురాన్‌లోని అర్థం రెండు ఒకేలా ఉందవని ఆమె చెప్పింది. మనిషి ఎలా జీవించాలో అందరికి అర్థమయ్యేలా సులభంగా అనువదించానని ఆమె చెబుతోంది. మానవత్వమే ప్రధాన మతమని వివరిస్తూ భవిష్యత్తులో కార్యక్రమాలు చేపట్టాలని ఆమె వివరించింది. ఇప్పటివరకు ఫాతిమాకు అనేక అవార్డులు వచ్చాయి. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్, నోటెల్ బుక్ ఆఫ్ రికార్డు వచ్చాయని భగవద్గీత, ఖురాన్ రెండు గ్రంథాల్లో సారాంశం ఒక్కటేనని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శివన్న, రాము, బోధన్ పట్టణానికి చెందిన సాయినాథ్, హిబా ఫాతిమా తండ్రి ఆమేద్ ఖాన్, రంజాన్, మరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## "రైతులకు న్యాయం చేయాలి - చల్లా విక్రాంత్‌రెడ్డి"

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నారని, అదే సంకల్పంతో క్షేత్రస్థాయిలో అధికారులు కూడా పని చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అవుకు మండల వైసీపీ యువనేత చల్లా విక్రాంత్‌రెడ్డి పెర్కొన్నారు. మంగళవారం అవుకు జడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీ ఆదేశాలమేరకు కొలిమిగుండ్ల మండలంలోని మధనంతపురం గ్రామానికి చెందిన రైతు గంగన్న సమస్యను పరిష్కరించాలంటూ కొలిమిగుండ్ల తహశీల్దార్ ఆల్‌ఫ్రైడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. రైతు గంగన్న పేద కుటుంబానికి చెందిన వారని ఎంతో కాలంగా సదరు భూముల్లో వ్యవసాయం చేసుకు ంటూ జీవనం సాగిస్తున్నారని, రైతుకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై వుందని చల్లా విక్రాంత్‌రెడ్డి పెర్కొన్నారు. వీలైనం త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం : సర్పంచ్ సుధాకర్

**హొళగుంద, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని సర్పంచ్ సుధాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో పూడిక తీసి, వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించామన్నారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లించామన్నారు. గ్రామస్తులు కూడా పంచాయతీ సిబ్బందికి తోడ్పాటునందించాలన్నారు. అలాగే గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## అభివృద్ధి చేయమంటే అరెస్టులా

**- మాజీ జడ్‌పిటిసి రాజన్నయాదవ్**

**మద్దికెర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమంటే అరెస్టులు చేస్తూ తెదేపా కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని మాజీ జడ్‌పిటిసి రాజన్నయాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, లోకేష్ సభలకు వస్తున్న ప్రజలను చూసి ఓర్వలేక టిడిపి నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. అరెస్టులు, కేసులు మా నాయకులకు కొత్తేమి కాదని రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని వచ్చే ఎన్నికల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రన్న, లక్ష్మీనారాయణ, చంద్రశేకర్‌గౌడ్, రంగయ్య, టైలర్ హరి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ అవ్వ దేవాలయ నిర్మాణం కోసం విరాళం

**ఆలూరు/హొళగుంద, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శ్రీ లక్ష్మమ్మ అవ్వ దేవాలయ నిర్మాణం కోసం (కళశ నిర్మాణానికి సంబంధించి) సిద్దారెడ్డి కుటుంబం రూ.1లక్ష50వేలు విరాళం అందచేసినట్లు దర్గా నిర్వాహకులు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మమ్మ దేవాలయానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. గుళ్లు, గోపురాలకు విరాళం అందిస్తే విరాళం అందించిన వారికి దేవుడు కనికరిస్తాడని తెలిపారు. విరాళ దాత సిద్దారెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి కుటుంబం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓలు, సర్వేయర్లతో సమీక్ష సమావేశం

**దేవనకొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండలంలోని విఆర్‌ఓలు, సర్వేయర్లతో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ మోహన్‌దాస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పొలం లేని వారికి పొలం ఇచ్చేందుకు చేపట్టిన అసైన్డ్ భూముల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అర్హత కలిగి ఉన్న నిజమైన లబ్దిదారులు మాత్రమే గుర్తించాలన్నారు. అలాగే భూ రీసర్వే కూడా పగడ్బందీగా చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ సుదర్శనం, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, విఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను ఎమ్మెల్సీగా గెలిపించాలి

**కర్నూలు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను ఎమ్మెల్సీగా గెలిపించాలని బిజెపి కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్‌కుమార్ కోరారు. మంగళవారం బాలాజీనగర్‌లోని పట్టభద్రులు, స్థానిక యువత, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల బిజెపి అధ్యక్షుడు బెస్త ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి సద్దుల మధుకిషోర్, ఉపాధ్యక్షుడు శంకర్, ఎస్‌సి మోర్చ మండల ఉపాధ్యక్షుడు శీను, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ అధికారులు ఆదోని పట్టణంలోని మారెమ్మవ్వ గుడి వద్ద బోయ నాగరాజు, జయలక్ష్మి పల్సర్ బైకుపై 336 డీలక్స్ విస్కీ ప్యాకెట్లు కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. అలాగే ఆదోని రైల్వేస్టేషన్ వద్ద సెబ్ అధికారులు తనిఖీలు చేపట్టగా ఆదోని పట్టణానికి చెందిన బోయ రాముడు అనే వ్యక్తి ఒక బ్యాగులో మొత్తం 192 ఓసీ డీలక్స్ వస్కీ మద్యం ప్యాకెట్లు తెస్తుండగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు చెప్పారు. సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆదోని బీఎంపీపీ సీఐ దశరత్, సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ అడుగడుగునా అన్యాయానికి గురవుతుంది

**- రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల రాయలసీమ ప్రాంతం అడుగడుగునా అన్యాయానికి గురి అవుతుందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్ననారు. మంగళవారం ఆదోనిలోని ఆర్‌సీసీ కార్యాలయంలో అధ్యక్షులు ఏసీ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యం క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ముందుగా రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీకి సంబంధించిన ఒక జెండాను అందరి సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణం సరికాదని, కేంద్రం నిర్ణయంవల్ల ఈ రాయలసీమలో ఉండే ఎనిమిది జిల్లాలు పూర్తిగా కరువు, కాటకాల్లో కూరుకుపోవడం ఖాయమన్నారు. ఈనెల 12వ తేదీన రాయలసీమలో ఉన్న అందరూ ఎమ్మెల్యే, ఎంపీ, ఎంఎల్‌సీలకు ఇంటికెళ్లి సమాచారం ఇచ్చామన్నారు. ఈనెల 25వ తేదీన రాజోలిబండదగ్గర ఉదయం 9 గంటలకు ఆర్‌సీసీ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా అందరూ మహాపాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రారంభాన్ని ఆపాలన్నదే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. ఈనెల 26, 27 తేదీల్లో మాహా పాదయాత్ర కొనసాగుతూ ఆదోనికి ఈనెల 28వ తేదీన చేరుకుని పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ ఆదినారాయణరెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు అజబాబు, లక్ష్మిరెడ్డి, సుజ్ఞానమ్మ, ఉమ్మి సలీం, సుదర్శన్, ఆర్‌సీసీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్, బద్రిస్వామి, జగదీష , బసవరాజు, రాజు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బాలికలకు ప్రతిభ పురస్కారాలు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** బాలికల విద్యను ప్రోత్సహించడంలో భాగంగా కోరమండల్ ఇంటర్నేషనల్ గ్రోమోర్ ఎరువుల సంస్థ వారి అధ్వర్యంలో 9వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థినిలకు పురస్కారాలు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని 9వ తరగతిలో ప్రతిభ కనబరచిన బాలికలకు పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, రంగారెడ్డి, జెడిఏ వరలక్ష్మీ, కర్నూలు డిఎస్పీ మహేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్యనుప్రోత్సహిస్తున్న కోరమండల్ ఎరువుల సంస్థసేవలను అభినందించారు. బాలికలు మంచిగా చదువుకొని అన్నిరంగాల్లో రాణించాలన్నారు. బాలికల తల్లిదండ్రులు కూడ విద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కూడ మంచి విద్యాబోధన చేయాలని విజ్ఞప్తి చేశారు. డిఇఓ, జెడిఏ మాట్లాడుతూ కోరమండల్ ఎరువుల కంపెనీ వారు బాలికలను ప్రోత్సహించేందుకు మొదటి బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3500లు ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లాలో 50 పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. కంపెనీ వైస్ ప్రసిడెంట్ జివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతియేట 1400 మంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు తెలిపారు. కోరమండల్ ప్రతినిధులు శ్రీదర్‌రెడ్డి, శివకుమార్, రఘుకుమార్, చెన్నకేశవులు, విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయభాషకు అన్ని అర్హతలు ఉన్న భాష తెలుగుభాష

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జాతీయ భాషకు అన్ని అర్హతలు ఉన్న భాష తెలుగు బాష అని మాతృభాష పరిరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని డా.రామలింగారెడ్డి మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలో తెలుగుభాష వికాసం – మన బాధ్యత అంశంపై సాహితీ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.దివి హయగ్రీవాచారి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి తెలుగు ఉపన్యాసకులు రామ్మోహన్ శర్మ, అన్నెం శ్రీనివాసరెడ్డి, మాబుబాషా, విశ్రాంత అధ్యాపకులు రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. డా.హయగ్రీవాచారి మాట్లాడుతూ మాతృభాష విజ్ఞానానికి పునాదిగా నిలుస్తుందని తెలుగుభాషను పరిపుష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సాహితి విరుపు, నీతి శతకాల మెరుపు తెలుగు భాష సొంతమన్నారు. డా.సహదేవుడు, శ్రీనివాసమూర్తి, రామ్మోహన్‌శర్మ, అన్నెం శ్రీనివాసరెడ్డి, మాబుబాషా, రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ జాతి గుండెచప్పుడు భాష అని భాష ద్వారా జీవితానికి గొప్ప రసజ్ఞతను అందించేది సాహిత్యమన్నారు. జీవన వికాసానికి మాతృభాష పట్టుగొమ్మగా నిలుస్తుందన్నారు. తెలుగు కవుల స్ఫూర్తితో తెలుగు భాష సాహిత్యం, సంస్కృతుల ఉద్ధరణకు ప్రతి కృషి చేయాలని కోరారు. తెలుగు సాహిత్య సరస్వతి పద్యంగా, గద్యంగా, కీర్తనగా, సంకీర్తనగా, ప్రబంధంగా, వచనంగా, అవధానంగా, పాటగా విస్తరించిందన్నారు. బిడ్డ పోషణలో తల్లిపాలు ఎంత అవసరమో మనో వికాసానికి మాతృభాష కూడా అంతే అవసరమన్నారు. కన్న తల్లిని, తెలుగు తల్లిని మర్చిపోతే తెలుగువాడికి ప్రగతి లేదన్నారు. ఈసందర్భంగా తెలుగు భాషోపాధ్యాయుడు ఆలపించిన జానపద గేయాలు, విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథులను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులను సన్మానించారు.

## ప్రజాస్వామ్యం ఏపీలో మరోసారి అపహాస్యం

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లెక్కించలేని ప్రజావ్యతిరేక పనులు చేపట్టి విధ్వంసంతో ప్రారంభమైన పాలన రాష్ట్రాన్ని వినాశనం చేసే పరిస్థితికి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. కృష్ణాజిల్లా గన్నవరం సంఘటనలో ఏపీలో ప్రజాస్వామ్యం మరోసారి అపహాస్యం అయిందని ప్రజలే బుద్దిచెప్పేరోజు తర్వలో ఉందని పేర్కొన్నారు. ప్రజాకంతక పాలనపై ప్రధాన ప్రతిపక్షం విమర్శిస్తే పోలీసులను అడ్డుపెట్టుకొని కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం మరో బీహార్ మాదిరి చేశారన్నారు. వైసీపీ పార్టీ నాయకులు ఎన్ని అగడాలు చేసినా ఎంత విధ్వంసం చేసినా ఒక్కకేసుకూడ నమోదు చేయని పోలీస్ వ్యవస్థ ఏవరి కోసం పనిచేస్తుందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తప్పుడు అడుగులు వేస్తున్న కొంతమంది పోలీసులు మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలో ఉన్నాయని వారి తీరు మార్చుకోవాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ సభలకు వస్తున్న జనాలను చూసి జగన్‌కు నిద్రరాక పోలీసులతో భయపెట్టె ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలు ఈ బెదిరింపులకు భయపడే ప్రసక్తిలేదని పేర్కొంటూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గవర్నర్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మేశ్వరస్వామిఅమ్మవార్ల హుండీ లెక్కింపు

**వెల్దుర్తి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** బ్రహ్మగుండంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్బంగా బ్రహ్మేశ్వరస్వామి, అమ్మవార్ల హుండీ లెక్కింపు మంగళవారం ఆలయ చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఇఓ హనుమంతరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఇఓ మాట్లాడుతూ సేవాటికెట్లు, తాత్కాలిక హుండీ, అంగళ్లకు సంబంధించి రూ.2లక్షల56వేల12రుపాయలు వచ్చిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దాదాపు రూ.4వేలు తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ, శివ, ఆలయ కమిటీ సభ్యులు బొమ్మన రఘురెడ్డి, అనిల్‌రెడ్డి, యల్లయ్య, నాగిరెడ్డి, ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో ముగిసిన బండలాగుడు పోటీలు

**వెల్దుర్తి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరిదేవిసహిత బ్రహ్మేశ్వరస్వామి బ్రహోత్సవాలు పురస్కరించుకొని అంతరాష్ట్ర స్థాయి రైతు సంబరాలు (ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన ) ఆలయ కమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఇఓ హనుమంతరావుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సీనియర్ క్యాటగిరి విభాగం పోటీలలో అనంతపురం జిల్లా గార్లదిన్నె గ్రామానికి చెందిన రామాంజనేయులు వృషభాలు మొదటిబహుమతి రూ.50వేలు(దాత మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి), డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన రాంమోహన్ వృషభాలు రెండోబహుమతి రూ.40వేలు (దాత కోకిల గోల్డెన్ వెంచర్, వెల్దుర్తి), నంద్యాల జిల్లా బెతేంచర్లకు చెందిన మేకల వెంకటరాముడు మూడోబహుమతి రూ.30వేలు(దాత మనోహర్, రామక్రిష్ణారెడ్డి, (మేఘన జీన్స్ , మహేశ్వరహోటల్), అనంతపురం జిల్లా యాడికి మండలం కుచ్చల చెన్నప్ప వృషభాలు నాలుగవ బహుమతి రూ.20వేలు(బొంబాయి బాష, వెంకటేశ్వర్లు), కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం రత్నాపల్లికి చెందిన ఈశ్వరయ్య వృషభాలు ఐదవ బహుమతి రూ.10వేలు(దాత రాఘవేంద్ర ట్రేడర్స్, సీడ్స్ ) గెలుచుకున్నాయి. మొదటిబహుమతిని కంగాటిరాంమోహన్‌రెడ్డి, బొమ్మనరవిరెడ్డి చేతుల మీదుగా నగదును రైతులకు అందించారు. అదేవిధంగా ఇతర బహుమతులను ఆలయ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. రైతు సంబరాలకు వచ్చిన వారికి రైతుసోదరులకు ఉచిత అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ పోటీలకు వాఖ్యతగా నరసింహా రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్బంగా ఛైర్మెన్, ఇఓలు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కంగాటి రాంమోహన్‌రెడ్డి, ఆలయ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి సుంకన్న, నాయకులు బుక్కాపురం శంకర్‌రెడ్డి, వెంకటనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బొమ్మన రఘురెడ్డి, అనిల్‌రెడ్డి, వడ్లయల్లయ్య, మధు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఉద్యమ నాయకులను ఎన్నుకోండి

**పత్తికొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 11న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఉద్యమ నాయకులను ఎన్నుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీలుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెఈ కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యం

**మద్దికెర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** కెఈ కుటుంబంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మద్దికెర మండల తెదేపా నాయకులు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పెరవలి రామాంజనేయులు, టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజిని, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు పారా విఠోబా, బసినేపల్లి ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం మద్దికెరలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో తెదేపా పార్టీలో ఉన్న ఏకైక బిసి నాయకుడు కెఈ శ్యాంబాబు అని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కులస్తులు ఆయనకు మద్దతుగా నిలవాలన్నారు. గత ప్రభుత్వంలో బిసి అయినటువంటి మాజీ డిప్యూటీ సిఎం కెఈ కృష్ణమూర్తి నేతృత్వంలో జిల్లాలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కులస్తులకు పెద్దదిక్కుగా ఉంటూ వారి బాగోగుల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. అలాగే ఇప్పుడు పెద్దాయన కుమారుడు పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ ఈ కులాల బాగోగులు చూసుకోవడం కోసం నిరంతరం తపిస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలందరు కలిసికట్టుగా కెఈ శ్యాంబాబుకి మద్దతుగా నిలుస్తూ ఎన్నికల్లో ఆయన గెలుపుకు కృషి చేస్తామనా న్నరు. ఎస్‌సి లక్ష్మన్న, కురువ ఆనంద్, కురువ ఎర్రిస్వామి, బోయ రామాంజనేయులు, చక్రాల శివ, బోయ హనుమంతు, రవితేజగౌడ్ పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షకు 229 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం సజావుగా జరిగాయని ఏవరు డిబార్ కాలేదని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్ పరీక్షల్లో 31 పరీక్ష కేంద్రాల యందు 229 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. 3587 మంది విద్యార్థులకుగాను 3358 మంది విద్యార్థులు పరీక్షకు హాజర య్యారు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓలు, డివిఇఓలు, ఉన్నతాధికారులు తనిఖీచేశారు.

## తలారిపై దాడి.... కేసు నమోదు

**మిడుతూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** మండలంలోని దేవనూరు గ్రామ తలారిగా విధులు నిర్వహిస్తున్న తిరుపాలుపై అదే గ్రామానికి చెందిన అల్తాఫ్ అనే వ్యక్తి ఇనుప రాడ్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గ్రామంలో మంగళవారం ఉదయం తలారి గ్రామ పరిదిలోని పొలాల రహదారికి సంబంధించిన అభ్యంతరం నోటీసులు రైతులకు పంపిణీ చేసి వస్తుండగా బస్టాండు ఆవరణలో అల్తాఫ్ దాడి చేసి గాయపరిచారని, గాయాలపాలైన తాను చికిత్స కోసం ఆస్పత్రికి వెళ్తుండగా మరోసారి దాడికి ప్రయత్నించాడని బాధితుడు వాపోయాడు. తన తండ్రి విక్రయించిన పొలం ఆన్లైన్ విషయం సమస్య పరిష్కరించాలంటూ తనపై దాడి చేయడం జరిగిందని, అది తనకు సంబంధించిన విషయం కాదని బాధితుడు తెలిపాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్ తెలిపారు.

## ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**-బ్రహ్మోత్సవ మహాపూర్ణహుతి -వైభవంగా తెప్పోత్సవం**



**మహానంది, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిసినట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఆలయంలోని యాగశాల నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గత ఐదురోజుల నుంచి చేస్తున్న కలశాలతో ఆలయ ప్రదక్షణగా వెళ్లి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు కలశాలతో అభిషేకాలు నిర్వహించి వివిధ చూర్ణాలతో ఉత్సవమూర్తులకు చండీశ్వరునికి రుద్రగుండం, నందితీర్థనం నందు విశేషమైనటువంటి చూర్ణాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది. రాత్రి నందితీర్థం నందు తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెప్పోత్సవం నందుస్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ నిర్వహించిన అనంతరం రుద్రగుండంలో జలక్రీడోత్సవం నిర్వహించారు. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లు అదిదంపతులు వివాహం అనంతరం నందితీర్థనం నందు జలక్రీడోత్సవం నిర్వహించడం వల్ల జలముల నుంచి ఎటువంటి కష్టాలు, బాధలు కలుగకుండా జలప్రళయం జరగకుండా ఉంటుందని వేదపండితులు తెలిపారు. మనదేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేసినట్లు ఆయన తెలిపారు. దాతలు అవ్వార్ గౌరినాథ్ దంపతులు దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, దాతలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** స్థానిక వాసవి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. టిఎస్‌జి సొసైటీ మరియు మదర్‌థెరిస్సా ఐ క్లినిక్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని కంటి వైద్య నిపుణులు ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. అనంతరం శిబిరంలో కంటికి సంబంధిచిన రోగాలకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే కర్నూలుకు చెందిన అమిలియో హాస్పిటల్‌కు చెందిన వైద్య నిపుణులు గుండె, షుగర్, బీపీ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు లక్ష్మీప్రసాద్, శృతి గోవర్ధన్, యశోదలు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, జులకల్లు భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు కలాం, ప్రతాప్, షేక్షావలి, మణిరాజు, శ్రీరాములు, విటల్ జేసురాజు, మధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 17వ తేది నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ధ్వజారోహణంతో ఘనంగా ముగిశాయి. ఉదయం శివదీక్ష విరమణ, సాయంత్రం తెప్పోత్సవం, నాగవల్లి, వసంతోత్సవం, ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలు ముగిశాయి. సుమారు ఐదు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలలో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. శివదీక్ష విరమణ, నాగవల్లి వసంతోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలలో ఆలయ అర్చకులు కిషోర్ కుమార్ శర్మ, మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోక్‌నాథ్ శర్మ, చిన్న, రాఘవేం ద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, సిబ్బంది ప్రసాద్, రమేష్, ఆర్కియాలజి అధికారులు అశ్వన్ కుమార్, శ్రీనివాసులు, వీఆర్వో గాలి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాలక మండలి సభ్యులు హనుమాన్ కుమార్ శెట్టి, యాగంటిపల్లె పుల్లారెడ్డి, బసప్పలు, ప్రత్యేక అధికారి హరి చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కాచిరెడ్డి శివపుల్లారెడ్డిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్మన్ బీసీ ఇందిరారెడ్డి మంగళవారం పరామర్శించారు. కాచిరెడ్డి శివపుల్లారెడ్డి గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీసీ ఇందిరారెడ్డి వారి స్వగృహానికి చేరుకుని శివపుల్లారెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని బీసీ ఇందిరారెడ్డి సూచించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి(75) మృతి చెందడంతో విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి ఓబుళరెడ్డి భౌతికకాయానికి బీసీ ఇందిరారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పాడి రైతులకు పశుగ్రాస సబ్సిడీ చెక్కుల పంపిణీ

**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**
కర్నూలు మిల్క్ యూనియన్(విజయడైరీ)ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా బనగానపల్లె యూనిట్ పరిధిలోని పలు గ్రామాలలో పాడి రైతులకు పశుగ్రాస సబ్సిడీ చెక్కులను యూనిట్ మేనేజర్ పి.వి.మధుసూదన్‌బాబు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందవరం డైరీఫారం ఏజెంట్ ఈ.చంద్రశేఖర్‌కు రూ.32,300ల చెక్కును, బీరవోలు సెంటర్ నందు గల 12మంది రైతులకు రూ.22,450ల చెక్కును సెంటర్ ఏజెంట్ ఓ.శ్రీనివాసరెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. అదే విధంగా క్రిష్ణగిరి, జోలాపురం, పండ్లాపురం గ్రామాలలో రూ.10వేలు చొప్పున, మీరాపురం గ్రామంలో రూ.8,750ల చెక్కులను మేనేజర్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మేనేజర్ మాట్లాడుతూ విజయడైరీ రైతులకు ప్రవేశపెట్టిన లీటర్‌కు రూ.2ల బోనస్ ఏజెంట్ల ఖాతాల్లో జమ చేశామని ఏజెంట్లందరూ ఎటువంటి అవకతవకలు లేకుండా రైతులకు బోనస్ లిస్టును తయారుచేసి విజయడైరీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. మొత్తం రూ.93,500ల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు ఓ.శ్రీనివాసరెడ్డి, ఈ.చంద్రశేఖర్, బి.చంద్రశేఖర్‌రెడ్డి, జి.సురేష్, పల్లె తిరుపతయ్య, నీలి ప్రసాద్ తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను తెలుగు, హిందీ, ఇంగ్లిష్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ మాతృభాషా పట్ల మమకారం, అభిమానం సహజంగా ఉన్నా అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించడానికి హిందీ, ఇంగ్లిష్ భాషలో నేర్పరితనం కచ్చితంగా ఉండాలన్నారు. ఇతర భాషల పట్ల మోజు ఉన్నప్పటికీ మాతృభాషను మరువరాదన్నారు. బెంగాల్ ప్రాంతంలో మాతృభాష కోసం నలుగురు ప్రాణత్యాగం చేసిన సందర్బంగా ఫిబ్రవరి 21వ తేదీన మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్‌కిషన్, మధు, వెంకటేష్, ప్రకాష్‌రావు, ఎర్రిస్వామి, బాలస్వామి, నరసింహులు, ఉమాదేవి, సంతోషి, జొనాథన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సినిమా రచయిత తోటపల్లి సాయినాథ్‌ను కలిసిన బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ప్రముఖ సినిమా మాటల రచయిత తోటపల్లి సాయినాథ్ కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈసందర్భంగా బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య యొక్క సమస్యలు,కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మురళీకృష్ణ, యువజన విభాగం కార్యదర్శి కృష్ణకాంత్ శర్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న మండల సర్వసభ్య సమావేశం

**గడివేముల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగమద్దమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయసింహారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు. అలాగే అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## అనుమతి లేని క్రిమిసంహారిక మందులను విక్రయిస్తే లైసన్సు రద్దు-ఎఓ

**దొర్నిపాడు(కోవెలకుంట్ల), ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** రైతులను మోసము చేయడానికి కాలంచెల్లి మందులను,అలాగే అనుమతి లేని క్రిమిసంహారిక మందులను రైతుకలు విక్రయిస్తే మీ లైసన్సు రద్దు చేస్తామని దొర్నిపాడు మండల వ్యవసాయ అదికారి శ్రీకృష్ణ చెప్పారు. మంగళవారము తన కార్యాలయంలో మండల పరిదిలో ఉన్న రసాయన, క్రిమిసంహాక మందుల డీలర్లతో ఎఓ శ్రీకృష్ణ సమీక్ష సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ లైసన్సు పొంది వ్యాపారాలు చేయ్యలేని డీలర్లు లైసన్సు అప్పగించాలన్నారు. అలాకాకుండా లైసన్సు పేరుతో అనుమతులు లేని, అలాగే కాంల చెల్లిన మం దులను రైతులకు కట్టబెట్టితే చర్యలు తీసుకుని లైసన్సు కూడా రద్దు చేస్తామని చెప్పారు .అలాగే దుఖాణంలో రసాయన, క్రిమిసంహారిక మందుల పట్టిక అప్‌డే ట్‌గా ఉండాలన్నారు.రైతులకు 15 బస్తాల కంటే ఎక్కువ అమ్మరాదని చెప్పారు. అలాగే ప్రతి రైతు అదారు నెంబరు లేని ఎరువులు విక్రయించరాదని చెప్పారు. దుఖాణలావాదేవీల గురించి ప్రతి నెల వ్యవసాయ కార్యాలాయనికి పంపాలన్నా రుముఖ్యంగా దుఖానంలో ఎరువులల ధరల పట్టిక ఖచ్చితంగా ఉండాలని చెప్పారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలో పలువురికి చోటు



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జాతీయ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘర్షణ సమితి వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు తెన్నేటి కిషోర్ మాదిగ పిలుపు మేరకు నూతన కమిటీలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ధరూర్ నరేష్ మాదిగ పిలుపుతో నూతన కమిటీలో భాగంగా ఎమ్మార్పీఎస్ జాతీయ యువసేన అధ్యక్షులు చాట్ల కిరణ్ మాదిగను నియమించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దాసరి దివాకర్ మాదిగను, అదేవిధంగా మహిళా విభాగం ఎమ్మార్పీఎస్ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాశపోగు రేణుకమ్మ మాదిగను నియమించడం జరిగింది. అలాగే కర్నూలు ఉపాధ్యక్షులుగా ఆర్ ధనుష్‌ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ భరత్, టౌన్ వైస్ ప్రసిడెంట్‌గా ఆర్ హరి, కర్నూలు జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జీ ఎం ప్రశాంత్‌ను నియమించడం జరిగిందన్నారు.

## వైకాపా దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారు - టిడిపి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవరవల్లి మురళీ అన్నారు. మంగళవారం స్తానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ కో-ఆర్డీనేటర్లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని, 2024లో అధికారమే లక్ష్యంగా పని చేయాలని, ప్రభుత్వం అక్రమంగా తొలగించిన ఓట్లర్లను గుర్తించి తిరిగి నమోదు చేయించాలని ఆయన సూచించారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టి.డి.పి.అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాతా రమేష్‌రెడ్డి, హార్‌నాథ్‌రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మహేష్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, ముర్తుజావలి, మహేష్‌నాయుడు, లింగస్వామిగౌడ్, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పడదయ్య స్వామి రథోత్సవం

**హాలహర్వి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండలంలోని జె హోసల్లి గ్రామంలో బుధవారం శ్రీ పడదయ్య స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. స్వామి వారికి ఉదయం ఆకుపూజ,పంచామృతాభిషేకం, పాలాభిషేకం,గంగపూజ,గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామి వారికి నందికోలు, పల్లకి ఉత్సవం,మంగళారతులు తదితర పూజలు చేస్తారు. ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథంపై ప్రతిష్టిస్తారు. అనంతరం పీఠాధిపతి శంభులింగ మరిదేవర స్వామి రథోత్సవానికి పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారు. రథాన్ని ఎదురు బసవన్న దేవాలయం వరకు లాగి అక్కడ బసవన్నకు ప్రత్యేక పూజలు చేసి తిరిగి రథాన్ని యధాస్థానానికి చేరుస్తారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు తిప్పయ్యస్వామి, సిద్దుస్వామిలు తెలిపారు.

## ఎమ్మెల్సీ పదవులలో వాల్మీకులకు సముచిత స్థానం కల్పించిన సిఎం

– సచివాలయ మండల కన్వీనర్ ఆర్ హనుమంతు

**తుగ్గలి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవులను వాల్మీకులకు కేటాయించి వాల్మీకులకి రాజకీయంగా సముచిత స్థానం కల్పించి అండగా నిలిచారని సచివాలయ మండల కన్వీనర్ ఆర్ హనుమంతు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఎం జగన్ ఎమ్మెల్సీ పదవులను ఇద్దరు వాల్మీకులకు ఇవ్వడం జరిగిందని కర్నూలు నుండి డాక్టర్ మధుసూదన్,అనంతపురం నుండి మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మలకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు,అనంతపురం జిల్లాల్లో వాల్మీకులకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి వాల్మీకి వర్గానికి పెద్దపీఠ వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో బిసిలకు సిఎం అండగా ఉంటూ అన్ని పదవులలో వాల్మీకులకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ బిసిలను అట్టడుగు స్థాయి నుంచి పైకి తీసుకొచ్చారని అన్నారు. దీంతో వాల్మీకులంతా రాబోయే ఎన్నికల్లో సిఎం జగన్‌కు మరోసారి అండగా నిలవాలని ఆయన వాల్మీకులను కోరారు.

## బలహీన వర్గాలు రాజకీయ భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి



కప్పట్రాళ్ల మల్లికార్జున విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,వైసిపి మండల కన్వీనర్

**దేవనకొండ,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ భరోసా ఇచ్చిన జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి(విఆర్‌పిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు. మంగళవారం దేవనకొండలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇదివరకు ఎన్నడూ లేని విధంగా బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. 18ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14ఎమ్మెల్సీ స్థానాలు బిసి,ఎస్‌సి,ఎస్‌టిలకు కేటాయించడం శుభపరిణామమన్నారు. అంబేద్కర్,జ్యోతిరావు పూలే లాంటి మహానీయుల ఆశయాలకు అనుగుణంగా సిఎం జగన్ బలహీన వర్గాలకు బాసటగా నిలవడం సంతోషించదగ్గ విషయమన్నారు. సామాజిక న్యాయం కల్పించడమే ధ్యేయంగా చట్టసభలో బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో వారికి మనోధైర్యం కల్పిస్తున్నదన్నారు. రాయలసీమ జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న వాల్మీకులకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వడంతో ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదివరకు ఉన్న ప్రభుత్వాలు,రాజకీయ పార్టీలు వాల్మీకులను తమ స్వార్థం కోసం వినియోగించు కుని ఓటు బ్యాంకుగా వాడుకు న్నార న్నారు. అయితే సిఎం జగన్ వాల్మీకులలో రాజకీయ చైతన్యాన్ని రగిలించే విధంగా క్యాబినెట్ మంత్రి పదవి మొదలుకొని అనేక పదవులు ఇచ్చి వాల్మీకులకు తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అలాగే వాల్మీకుల చిరకాల కోరిక అయినటువంటి ఎస్‌టి రిజర్వేషన్‌ను కల్పించి వాల్మీకులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్లను బిఎల్‌ఓ విధుల నుండి తొలగించాలి

**హాలహర్వి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారిని బిఎల్ఓ విధుల నుండి తొలగించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు,చాంద్‌భాషా, మల్లికార్జున,శ్రీరాములు,అనురాధ,శివజ్యోతిలు కోరారు. మంగళవారం వారు ఎంపిడిఓ,తహాశీల్దార్‌లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సచివాలయంలో తాము వెల్ఫేర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అయితే తహాశీల్దార్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు బిఎల్‌ఓగా డ్యూటీలు వేసి అదనంగా తమతో పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వం తమను వెల్ఫేర్ అసిస్టెంట్లుగా నియమిస్తే తహాశీల్దార్లు తమతో బిఎల్‌ఓలుగా విధులు నిర్వహించుకుంటున్నారని వాపోయారు. బిఎల్‌ఓలుగా విధులు నిర్వహించడం వల్ల తమకు పనిభారం ఎక్కువవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిఎల్‌ఓలుగా విధులు నిర్వహించడం వల్ల ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందించలేకపోతున్నామని వారు వాపోయారు. వెల్ఫేర్ అసిస్టెంట్లను బిఎల్‌ఓ విధుల నుండి తొలగించమని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎంపిడిఓ,తహాశీల్దార్లు తమను తొలగించడం లేదని మండిపడ్డారు. ఈ విషయంపై వెల్ఫేర్ అసిస్టెంట్లు అంతా కలిసి తమను బిఎల్‌ఓ డ్యూటీల నుండి తొలగించాలని కోరుతూ కలెక్టర్‌ను ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు రోషన్ వలి,లక్ష్మి,మల్లి,రాజశేఖర్,రాజేష్,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుడిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం



**ఆదోని,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గిరిజనుడిని గుర్తించి డా కుంభ రవిబాబును ప్రకటించడం హర్షణీయమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మోపిరి సూర్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఎన్‌టిఎఫ్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని అందులో గవర్నర్ కోటలో ప్రస్తుత రాష్ట్ర ఎస్‌టి కమీషన్ చైర్మన్ డా కుంభ రవిబాబుని ఎమ్మెల్సీగా ప్రకటించారన్నారు. ఇప్పటివరకు ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత గిరిజనులను గుర్తించి ఈ స్థానం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఎస్‌టి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మొట్టమొదటి సారిగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఎస్‌టి కమీషన్ చైర్మన్‌గా ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తులలో డా కుంభ రవిబాబు ఒకరన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నుకున్న డా కుంభ రవిబాబు గిరిజనులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయగలరని అదే విశ్వాసం,నమ్మకంతో రాష్ట్రంలో ఉన్నటువంటి 32లక్షల గిరిజనులందరు ఆయన వెనుక ఉన్నారని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మోపిరి సూర్య,బల్లేకల్లు ఈరన్న,ఎరుకుల రమేష్,కమ్మన్న,రాముడు,ఉమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులను అడ్డుకున్న నాయకులు

-రూ. 2.66 కోట్లు మంజూరు చేయించిన ఎంఎల్‌ఏ

పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన వివాదం



పనులను అడ్డుకోవడంతో నిలిచిపోయిన పనులు



**వరమాన్‌దొడ్డి(మంత్రాలయం),ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో ఉన్న ఎస్‌ఎంకెవి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కొంతమంది నాయకులు మంగళవారం అడ్డుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పథకం ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను దీర్చిదిద్ది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ ఇవ్వాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి ఎస్‌ఎంకెవి పాఠశాలకు నాడు-నేడు పథకం ద్వారా పది అదనపు గదుల నిర్మాణం,పది రకాల పనులు,ప్రహారీగోడ,తాగునీటి ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణాలకు సుమారు రూ.2.66 కోట్లు మంజూరు చేయించారు.2022 నవంబర్ 26న ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఈపనులకు భూమిపూజ చేశారు.ప్రస్తుతం అదనపు గదుల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.అయితే మురుగుదొడ్ల నిర్మాణానికి పాఠశాల పక్కసైడులో అధికారులు మార్కు వేశారు. అయితే సింగరాజనహళ్ళి గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం చేయడానికి వీలులేదంటూ అధికారులు వేసిన మార్కును చెరిపివేసే ప్రయత్నం చేశారు.ఈ పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థినీ,విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ఈ పాఠశాల 1977 నుండి 2022 వరకు ఎయిడెడ్ పాఠశాలగా కొనసాగింది.ఈ పాఠశాలకు పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఎస్‌ఎం కృష్ణారెడ్డి అనే వ్యక్తి తనకున్న స.నం 48-1లో సుమారు 5.54 ఎకరముల భూమిని పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ఈ ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం జూన్ 1 2022వ తారీఖున ప్రభుత్వ పాఠశాలగా గుర్తించారు.అయితే ప్రస్తుతం భూముల విలువ పెరగడంతో పాఠశాలకు అనుకొని వెనుకవున్న భూమిని తీసుకోవాలనే ఆశతో కొంతమంది వ్యక్తులు ఈ నాడు-నేడు పనులు అడ్డుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.నాడు-నేడు పనులను అడ్డుకున్నారన్న సమాచారం రావడంతో మాధవరం పోలీసులు రంగప్రవేశం చేశారు.పోలీసులు నాయకులతో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఈ పాఠశాలలో నెలకొన్న వివాదం పరిష్కరించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికులపై దురుసుగా మాట్లాడి,దాడి చేసిన వారిని శిక్షించాలి



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** పంచాయతీ కార్మికులపై దురుసుగా మాట్లాడి,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న,మండల ఉపాధ్యక్షులు తిక్కప్ప,పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం సబ్ కలెక్టర్,ఎంపిడి, పంచాయతీ సెక్రటరీలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30గంటల సమయంలో కార్మికులు తిరుమలనగర్‌లో పని చేస్తున్న సమయంలో సనా ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న ఏరియాలో రిటైర్డ్ ఏఎస్‌ఐ నాగరాజ్ వచ్చి కార్మికులపై దురుసుగా మాట్లాడి మాదిగ నా కొడకల్లారా అంటూ కార్మికులపై దాడి చేశారన్నారు. కార్మికులపై దాడి చేయడమే కాకుండ కార్మికులపై కేసు కూడా పెట్టారన్నారు. ఇంతకుముందు స్వీపర్ మహిళలను కూడా భయభ్రాంతులకు గురి చేశారని కార్మికులకు నాగరాజు నుండి ప్రాణ రక్షణ కల్పించి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోపాల్, వెంకటేష్,వాసు,రామకృష్ణ,ఉలిగమ్మ,అంజనమ్మ,నాగలక్ష్మి,సరోజమ్మ,సుగుణమ్మ,ఈరమ్మ,ఇందిరమ్మ,రాజు,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సభ్యులుగా నాగమధుయాదవ్ ఎన్నిక పట్ల హర్షం



**గడివేముల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, పాణ్యం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి నాగమధుయాదవ్‌ను సోమవారం విడుదల చేసిన ఏఐసీసీలోకి తీసుకోవడం సంతోషకరమని, ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీరేష్‌యాదవ్, శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధోని, రాజుయాదవ్, మహేశ్వరయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి విభాగం నుంచి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలోకి వెళ్లడం సంతోషకరమైని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, విద్యార్థుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూ గల్లి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉన్నత పదవులు సాధించి, జాతీయ స్థాయి వరకు వెళ్లడం సంతోషకరమన్నారు. ఎన్ఎసయూఐ జిల్లా ఉపాధ్యక్షుడు నుంచి, అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించి కర్నూలు జిల్లా నుంచి ఏఐసీసీలోకి వెళ్లడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేస్తామన్నారు. భారత కాంగ్రెస్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ యస్‌సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటంర కదిరి కోట రవి కిరణ , ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నాగమధుయాదవ్‌ను తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శుభసూచకమన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు కొత్తపల్లి విద్యార్థి ఎంపిక



**కొత్తపల్లి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ధుష్యంత్‌కుమార్ అండర్-14 విభాగంలో జాతీయస్థాయి వాలిబాల్ పోటీలకు ఎంపిక అయినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ నెల 14 నుండి 16వరకు పల్నాడు జిల్లా నర్సరావుపేటలో డి.ఎస్.ఏ.స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో ధుష్యంత్‌కుమార్ అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి వాలిబాల్ పోటీలకు ఎంపిక అయ్యాడని ఆయన తెలిపారు. విద్యార్థికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయుడు బి.మురళీనాయక్‌ను సిబ్బంది అభినందించారు.

## తరతరాలుగా తరగని ఆస్తి మన తెలుగు భాష



**నందికొట్కూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** తరతరాలుగా తరగని మన ఆస్తి తెలుగుబాష అని ఈ సంపదను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రముఖ వ్యాఖ్యాత,రచయిత,కవి,రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులు ఎస్.ఎం.డి. ఇనాయతుల్లా అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.సునీత అధ్యతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు మాతృభాష పరిరక్షణలోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు తన తల్లిభాషను కాపాడుకోవాల్సిన భాధ్యత ఉందని అందుకు తగిన కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం కర్నూలు నుండి ముఖ్య అతిధిగా హాజరయిన కవి ఇనాయతుల్లా మాట్లాడుతు తెలుగు సంస్కృతి, తెలుగు సాంప్రదాయాలను, తెలుగు వారసత్వాన్ని నిలబెట్టడానికి నిరంతరం కృషిచేయాలని, పరభాషా జ్ఞానాన్ని సంపాధించిన కేవలం మన బాషలోనే సంభాషించాలన్నారు. మన జాతీయ బాష హిందీని కూడ పరిరక్షించుకున్నప్పుడే జాతీయ సమైఖ్యత సాధ్యమవుతుందని హిందీశాఖ అధ్యాపకులు ఖాజాహుశ్శేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు సంచాలకులు డా.అన్వర్‌హుశ్శేన్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.రఘుపతిరెడ పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు



**హాలహర్వి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మద్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని సోషల్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ చాంద్ భాషా అన్నారు. మంగళవారం మండలంలోని అర్ధగేరిలో జిల్లా పరిషత్ మండల ప్రాథమిక పాఠశాలలో ఆయన మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మద్యాహ్న భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు పాఠశాలలో ఆన్‌లైన్ అటెండెన్స్ ప్రకారమే మద్యాహ్న భోజనం అందించాలని ఆయన ఆదేశించారు. వంట చేసే ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిందన్నారు. అలాగే విద్యార్థులు పాఠశాలలో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు పాఠశాలలో తాగునీరు, అత్యవసర వైద్యం తదితర సదుపాయాలు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## వరిపంటలో అగ్గితెగులును నివారించాలి

-ఏడిఏ మహమ్మద్ ఖాద్రి



**రాంపుర ం(మంత్రాలయం),ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరిపంటలో పంటను అధికంగా ఆశించే అగ్గితెగులును నివారించడానికి అధికారుల సలహాలు పాటించాలని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వరిపంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఈ అగ్గితెగులు మొక్కలో అన్నిచోట్లా వ్యాపిస్తుందన్నారు.ఈ తెగులు నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలన్నారు.అదేవిధంగా ట్రైసోక్లోజల్ 0.6 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.రైతులందరూ ఆయా గ్రామాల్లో ఉన్న రైతుభరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ గణేష్,ఏఈఓలు నరసింహుడు,రేఖా మాధురి ఆయా గ్రామాల విఏఏలు,ఎంపిఈఓలు,ఎంపిఈఓలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అండర్-14కి శ్రీ విద్యాసాయి విద్యార్థి



**మద్దికెర,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మద్దికెరలోని శ్రీ విద్యాసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ధోని యువరాజ్ అండర్-14క్రికెట్ విభాగంలో బౌలర్‌గా రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని కరస్పాండెంట్ యజ్ఞం వెంకట్‌మాధవ్,హెడ్మాస్టర్ బాలసునీత,వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌లు మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుండి అనేక మంది విద్యార్థులు మా స్కూల్ నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి సెలెక్ట్ కావాలని ప్రోత్సహిస్తున్నామన్నారు. బిసిసిఐ ఆద్వర్యంలో జరిగిన క్రికెట్ సెలక్షన్‌లో మా పాఠశాలకు చెందినటువంటి 9వ తరగతి విద్యార్థిని మనిషా సుల్తాన్ అండర్-15,అండర్-19విభాగంలో సత్తా చాటడం జరిగిందన్నారు. విద్యార్థులను విద్యతో పాటు వివిధ రంగాల్లో ఉన్నటువంటి మక్కువపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

## గురుకులలో విద్యార్థులకు దంత పరీక్షలు



**ఆత్మకూరు, ఫి బ్రవరి 21,ప్రభా తవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏ.పి.గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బైర్లూటి వైద్యాధికారి డా.పవన్ కుమార్ మరియు దంత వైద్యురాలు డా.అనుపమ సంధర్శించి విద్యార్థినీలకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు విద్యార్థులకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ప్రతి రోజు ఉదయం మరియు రాత్రి భోజనం అనంతరం దంతాలను శుభ్రం చేసుకోవాలని, దంత సమస్యలు ఉంటే వెంటను డాక్టర్లను సంప్రదించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరస్వతి, వసతి గృహా నిర్వాహకులు శ్రీరాములు, స్టాఫ్ నర్స్ తులసి పాల్గొన్నారు.

# నా జీవితం .. ప్రజా జీవితానికి అంకితం...

## - రాష్ట్ర వైసీపీ కమిటీ సభ్యులు సంధ్య విక్రమ్ కుమార్
## - జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

**కోడుమూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** నా జీవితం ప్రజా జీవితానికి అంకితమని రాష్ట్ర వైసీపీ కమిటీ సభ్యులు సంధ్య విక్రమ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు భారీగా వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. అనంతరం వైసీపీ శ్రేణులు,అనుచరులు,స్నేహితులు,సహచరుల మధ్య సంధ్య విక్రమ్ కుమార్ జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమాన సంఘాల ప్రతినిధులు విక్రమ్‌కు కేకును తినిపించారు. అనంతరం విక్రమ్ కుమార్ మాట్లాడారు. గత 12 ఏళ్ల నుంచి వైసీపీ పార్టీలో పనిచేస్తున్నానని, తనకు పదవుల కంటే ప్రజాజీవితమే ముఖ్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో తాను కొనసాగుతూ పార్టీని పటిష్టవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు పరుస్తున్న పథకాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకువెళ్తున్నానని, ఆ పథకాలకు నేడు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారన్నారు. తమ పార్టీపై ఉన్న ప్రజాధరణలతోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ విజయం సాధించి మరో సారి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.



వైసీపీ శ్రేణుల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న వైసీపీ నేత సంధ్య విక్రమ్ కుమార్

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ మండలాల నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిసెట్ ప్రవేశ పరీక్ష 2023కు దరఖాస్తులు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** 2023-24 విద్యాసంవత్స రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశం కొరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా మీ దగ్గరలో ఉన్న హెల్ప్‌లైన్ సెంటర్ లేదా మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవచ్చు ని నంద్యాల ఈఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ మంగళవారం తెలిపారు. ధరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకోవడానికి ఏప్రిల్ 30 చివరి తేదిగా గుర్తించారని ప్రవేశ పరీక్ష మే 10వ తేదిన ఉంటు ందని తెలిపారు. మార్చి 2023లో ఎస్‌ఎస్‌సి, లేదా తత్సమానమైన పరీక్షకు హాజరయ్యేవారు కూడ ప్రవేశపరీక్షకు అర్హులు, గతంలో పాస్ అయిన వారు కూడ అర్హులు. దరఖాస్తు రుసుం ఓసి, బిసి విద్యార్థులకు రూ.400 లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.100లు చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల నంద్యాల యందు సుశిక్షితులైన అధ్యాపకులచే పాలిసెట్ ప్రవేశపరీక్షకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామ న్నారు. సందేహాల నివృత్తి కోసం ఈచరవాణి నంబర్లను 9959931461, 7093703054లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రెస్ ఆకాడమి చైర్మన్ జిల్లాలో పర్యటన

### - అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న చైర్మన్



నంద్యాల్లో ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేనికి స్వాగతం పలుకుతున్న డిపిఆర్‌ఓ

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిల లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. నంద్యాలకు చేరుకున్న కొమ్మినేనికి డిపిఆర్‌ఓ మల్లిఖార్జునరావు ఘనస్వాగతం పలికారు. అనంతరం అహోబిలం వెళ్లారు. అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వారి వెంట ప్రెస్ అకాడమి సెక్రెటరీ బాలగంగాధర తిలక్, డిపిఆర్‌ఓ మల్లిఖార్జున ఉన్నారు. ఎగువ అహోబిల నరసింహస్వామిని దర్శించుకొని గోత్రనామాలు, సంకల్పం చెప్పించి తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు, వేదపండితులు అశీర్వదించి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను దంపతులకు అందజేశారు. అనంతరం అహోబిల కొండలను దేవాలయాన్ని పరిశీలించారు. పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కోడుమూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** కోడుమూరు పోలీస్ స్టేసన్ పరిధిలోని ప్యాలకుర్తి గ్రామ బస్ స్టేషన్ దగ్గర మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడుమూరుకు చెందిన బోయ పరమేష్ (19) అనే యువకుడు దుర్మరణం పొందాడు. కోడుమూరు ఎఐటియుసి నాయకులు బోయ బజారికి చెందిన పొలంలో పండించిన వాము పంట దిగుబడిని కొడుకు పరమేష్ కర్నూలు మార్కెట్ యార్డుకు ట్రాలీ ఆటోలో తీసుకొని బయల్దేరాడు. ప్యాలకుర్తి గ్రామ సమీపాన ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబో యి ట్రాలీ ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా ఇదే వాహనంలో ప్రయా ణిస్తున్న బోయ పరమేష్‌కు తీవ్ర గాయాలకు గురిఅయ్యాడు. వెంకటనే చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసు కువెళ్తుండగానే మార్గమధ్యలోనే పరమేష్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షి ంచారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ద్ఃర్యాప్తు చేస్తు న్నారు. అనంతరం శవానికి పోస్టు మార్టం నిమ్మి త్తం భౌతి కాయాన్ని కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**బాదిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు :** రోడ్డు ప్రమాదంలో సిపిఐ పార్టీకి చెందిన హమాలి బజారి కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సిపిఐ నాయకులు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గిడ్డయ్య, స్థానిక నాయకులు రాజు,క్రిష్ణ,మునుస్వామి, దూళ్లభాస్కర్,మధులు బజారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఐదవ తరం శత వృద్ధురాలికి పాలు తాపించిన ముని మనవడు



**మిడుతూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ;** మండలంలోని మాసాపేట గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన కలవందలపాడు గ్రామంలో ఐదవ తరం శత వృద్ధురాలు జంగిల మ్మ (105)కు ఐదవ తరం ముని ముని మనవడు మహ్మద్ అమాన్ పాలు తాపి ఆకుటుంబం సంబరం చేసుకున్నారు. ప్రస్తుతం మానవుని జీవిత ప్రయాణకాలం అరవై యేళ్లకే పూర్తి అవుతుంది. అలాంటిది జంగిలమ్మకు 105 సంవత్సరాలు వయస్సు వచ్చినా ఆరోగ్యంగా తిరుగుతూ ఉండడం గమనార్హం. జంగిలమ్మ కుమారుడు చిన్నమౌలాలి, ఆయన కుమారుడు నజీర్, ఇతను కుమారుడు మన్సూర్, ఇతను కుమారుడే మహ్మద్‌అమాన్ తన మునిముని జేజీకి పాలు తాపే అదృష్టం కలిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడులో వివాహిత ఆత్మహత్య

**వెలుగోడు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణానికి చెందిన వివాహత ఆస్మ (27) అనే వివాహిత మంగళవారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ఎస్ఐ జగన్మోహన్‌తెలిపిన వివరాల మేరకు వెలుగోడు పట్టణానికి చెందిన మహబూబ్‌బాషతో ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామానికి చెందిన ఆస్మతో 4సంవత్సరాల క్రితం వివాహం అయినట్లు తెలిపారు.భార్యభర్తల మధ్యలో కుటుంబ కలహాలతో ఆస్మ ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు.మృతురాలి బంధువులు మాట్లాడుతూ వివాహిత ఆస్మను భర్త మరియ భర్తకుటుంబసభ్యులు హత్య చేసి ఆత్మహత్యగా మార్చారని ఆరోపించారు. ఆస్మ మృతదేహన్ని ఆత్మకూరుప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టంనిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యాగంటిలో భక్తిశ్రద్దలతో శివదీక్ష విరమణ

### - దీక్ష విరమించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**బనగానపల్లె,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున మంగళవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.మండల,అర్థమండల శివదీక్ష చేపట్టిన శివస్వాములు తమ సమీపంలోని ఆలయాల్లో ఇరుముడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి ఉమామహేశ్వరస్వామి సన్నిధిలో ఇరుముడి దించి మాలను తీసి శివదీక్షను విరమించారు.ఈ దీక్ష విరమణలో టీటీడీ పాలక మండలి సభ్యులు,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాతపాడు వద్ద దేవస్థానం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఇరుముడి ధరించి అక్కడ నుంచి పాదయాత్రగా యాగంటి క్షేత్రానికి చేరుకుని స్వామి సన్నిధిలో ఇరుముడిని దించి మాలను తీసి శివదీక్షణు విరమించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ వారి తనయుడు కాటసాని శివనరసింహారెడ్డిలు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం దీక్ష విరమణచేసేందుకు విచ్చేసిన శివస్వాములకు,వారి కుటుంబ సభ్యులకు,భక్తులకు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రంలో అన్నదాన వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ కాశినాయన శిష్యులు శ్రీ గణపతి నాయన,వైకాపా అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,పారిశ్రామికవేత్త,యాగంటి ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి,నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి, ట్రెజరర్ వై.రామారెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, యాగంటి ఆలయ ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డి,యాగంటిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి,సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,శివశంకర్‌రెడ్డి, సత్యంరెడ్డి,కాల్వబుగ్గ ఆలయ ఈవో డిఆర్‌కెవి ప్రసాద్,మహేశ్వరరెడ్డి,రామకృష్ణాపురం కొట్టె రవి,ఈడిగ రంగస్వామి,హోటల్ సుబ్బారెడ్డి,చిన్నస్వామి,దొర్నిపాటి వెంకటేశ్వర్లు,ఆలయ అర్చకులు కిషోర్ కుమార్ శర్మ,మహేష్ శర్మ,సత్యనారాయణశర్మ,లోక్‌నాథ్ శర్మ,దేవేంద్ర శర్మ,చిన్న,ప్రవీణ్ శర్మ,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్,ఆర్కియాలజి అధికారులు అశ్వన్ కుమార్,శ్రీనివాసులు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లెదుట దాడులు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు



మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**ఆదోని,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసిపి వర్గీయుల దాడిని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,మార్కెట్‌యార్డుమాజీ చైర్మన్లు మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,ఎల్ఎల్‌సి మాజీ చైర్మన్ రామస్వామి,పట్టణ మైనార్టీ నాయకుడు సాంబగల్ ఫక్రుద్దీన్,తెదేపా రాష్ట్ర నాయకుడు వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,సోమ శేఖర్‌రెడ్డి,బిటి శ్రీనివాస్‌లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ ప్రతిపక్ష పార్టీలపై దాడులు,బెదిరింపులు, విధ్వంసాలకు తెగబడుతోందని మండిపడ్డారు. గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైకాపా శ్రేణులను వదిలేసి టిడిపి వారిని పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులు స్వతంత్ర ప్రతిపత్తిని వదిలి అధికార వైకాపాకు అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రాజకీయాల్లో భౌతిక దాడులను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలన్నారు. గన్నవరం టిడిపి కార్యాయలంలో వైసిపి గూండాలు కంప్యూటర్లు,ఫర్నీచర్ ధ్వంసం చేశారన్నారు. అంతటితో ఆగకుండ కార్యాలయ ఆవరణలో ఉన్న వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారన్నారు. కత్తులతో టిడిపి ఫ్లెక్సీలను వైసిపి కార్యకర్తలు చించేశారన్నారు. ఓ కారు అద్దాలను ఇటుకలతో బద్దలు కొట్టి కార్యాలయంలో కలియతిరుగుతూ విధ్వంసం సృష్టించారన్నారు. ఈ దాడి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులే చేశారని టిడిపి నేతలు చెబుతున్నారు. పోలీసులు ఉండగానే చూస్తుండగానే వైసిపి కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని ఈ విషయంపై పోలీసులను అడిగితే సమాధానం చెప్పేందుకు నిరాకరించడం గమనార్హం. టిడిపి నేతలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదని దీనికి పోలీసుల అలసత్వమే కారణమని ఆరోపించారు. ఈ దాడిలో 50 నుండి 60మంది దాక అల్లరి మూకలు పాల్గొన్నారన్నారు. మొదట టిడిపి కార్యాలయం దగ్గర ఎమ్మెల్యే వంశీ రెక్కీ నిర్వహించారన్నారు. వంశీపై ఫిర్యాదు చేయడానికి టిడిపి నేతలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారని టిడిపి నేతలు వెళ్లిన వెంటనే కార్యాలయంపై వంశీ అనుచరులు దాడికి దిగారని,టిడిపి కార్యాలయంలో ఎవ్వరూ లేని సమయంలో వైసిపి గూండాలు దాడికి దిగారని టిడిపి నేతలు అంటున్నారు.

## కర్నూలులో నో నామినేషన్ పట్టభద్రులకు నామినేషన్‌లు ఫుల్ ఉపాధ్యాయుల కోటాలో ఒక్కటి

**కర్నూలు, ఫిబ్రవరి, 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి కర్నూలు జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గం ఎన్నికల కొరకు ఫిబ్రవరి 21 మంగళవారం నాడు, ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదని కర్నూలు డిఆర్‌ఓ నాగేశ్వరరావు తెలిపారు. అనంతపురం పట్టణంలో కడప -అనంతపురం - కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు మంగళవారం నాడు కర్నూలు మరియు నంద్యాల ఉమ్మడి జిల్లాలకు చెందిన ఐదు మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు 1.ఎన్.రాఘవేంద్ర. బిజెపి, నరసింహారెడ్డి నగర్, కర్నూల్. 2, ఎస్.జయ కాంత్, స్వతంత్ర అభ్యర్థి. స్టాన్టన్ పురం, కర్నూలు. 3. ఎం.రాజ న్న స్వతంత్ర అభ్యర్థి పోలకల్, సి.బెళగల్ మండలం, కర్నూలు4. వి.రామచంద్రుడు, స్వత ంత్ర అభ్యర్థి, పాండురంగాపురం నంద్యాల జిల్లా. 5.ఎన్.నరసింహులు, స్వతంత్ర అభ్యర్థి నొస్సం, సంజామల మండలం,నంద్యాల జిల్లా. కడప - అనంతపురం - కర్నూలు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు మంగళవారం నాడు కర్నూలు జిల్లాకు చెందిన ఒక అభ్యర్థి నామినేషన్ వేశారు 1.డి.రామశేషయ్య, స్వతంత్ర అభ్యర్థి, ఆదోని, కర్నూలు జిల్లా

## స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు

### : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

**కర్నూలు, ఫిబ్రవరి, 21, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించే దిశగా జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు గ్రామ సచివాలయాల అంశంపై సమీక్ష నిర్వహిస్తూ సచివాలయ సర్వీసులను పెంచే దిశగా కృషి చేయడంతో పాటు సచివాలయ సిబ్బంది హాజరు తప్పనిసరిగా వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను శనివారంలోపు పూర్తి చేయాలని కర్నూలు మరియు పత్తికొండ ఆర్డీఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణమస్తు, షాది తోఫాకు సంబంధించిన దరఖాస్తులను ఎంపిడిఓల లాగిన్ లో ఉన్నవి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న వారిని మెరుగు పరిచేలా ఆరోగ్య కార్యకర్త మరియు సంక్షేమ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనకు సంబంధించి 1902 కాల్ సెంటర్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సరైన రీతిలో రీఓపెన్ కాకుండా పరిష్కరించాలన్నారు. అదే విధంగా జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు అర్జీదారులతో మాట్లాడి చెయ్యగలిగే పనులు ఉంటే పూర్తి చేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ముఖ హాజరుకు సంబంధించి ఇంకా 5512 మంది నమోదు చెయ్యలేదని, సిఎఫ్‌ఎంఎస్ ఐడి ఉన్న ప్రతి ఒక్కరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.డిపిఓకు సంబంధించి ఓడిఎఫ్ ప్లస్ కు సంబంధించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పన్నుల రూపంలో తక్కువగా వసూలు చేసిన మండలాలను పురోగతి సాధించాలన్నారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పిడి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఈఓ లవన్నపై తప్పుడు ప్రచారాలు సరికాదు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్నపై కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు సరికాదని కోమరంబీమ్ ఆదివాసి చెంచు గిరిజన లక్షేమ సంఘం గౌరవ ఆద్యక్షులు ఎలకపాటి అశీర్వాదం అన్నారు.శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను అబివృద్ది చేస్తూ కుల,మత బేదాలకు లేకుండా అహర్నిషలు కృషి చేస్తుంటే దుష్ప్రచారం చేయడం బాధకరం అన్నారు.నిత్యం స్వామివారి సేవలో,భక్తుల సేవలో పనిచేస్తున్నటువంటి ఈఓ లవన్న దళితుడు అనే నెపంతో లేనిపోని అపోహలు చేయడం మానుకోవాలని అన్నారు.దర్శనాలకు టికేట్లు ఇవ్వలేదని కొంతమంది దళారులు ఆయనపై పలు ఆరోపణలు గుప్పించడం మంచి పద్దతి కాదని పేర్కొన్నారు.ఈఓ లవన్న మనోబావాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే దళిత,గిరిజనుల సంఘాలు ఐక్యంతో పనిచేయడం జరుగుతుందన్నారు.

## ఈనెల 25న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీశైలం రాక

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర ్భంగా శ్రీశైలంకు వివిపిల తాకిడి అధికమయింది. బ్ర హ్మోత ్సవాల కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జేసి టి నిశాం తి, ఎస్పీ రఘువీర్‌రెడ్డితో పాటు జిల్లాస్థాయి అధికారులు శ్రీశైలం బ్రహ్మోత ్సవాల్లో విధుల పట్ల అంకితభావంతో పనిచేశారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు భ్రమరాంభ మల్లికార్జునను దర్శించుకునేందుకు శ్రీశైలం వచ్చారు. ఈనెల 25వ తేదిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ శ్రీశైలం రానున్నారు. గత గత వారంరోజులుగా శ్రీశైలం విధుల్లో ఉన్న అధికారులు తిరిగి శ్రీశైలంకు వెళ్లను న్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రాకతో జిల్లా కలెక్టరు, ఎస్పీ లు అధికారులు అప్రమత్తమై కట్టుదిట్టమై పటిష్ట బందో బస్తును ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టనున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం - ఐదు మీటర్ల దూరంలో ఎగిరిపడిన వ్యక్తి కాలు

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం లక్ష్మీనగర్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి కుడికాలు తెగిపోయి ఐదుమీటర్ల దూరంలో పడింది. నందికొట్కూరు నుండి బైక్‌పై వెళ్లుతున్న ఎదురుపాడు గ్రామనికి చెందిన రాజు లక్ష్మీనగర్ గ్రామ సమీపంలోకి రాగానే ఆత్మకూరు నుండి వేగంగా వస్తున్న ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డీకొంది. ఈ ప్రమాదంలో రాజు కుడి కాలు తెగిపోయి కెజి రోడ్డుకు ఐదు మీటర్ల దూరంలో వున్న తిరుమలయ్య పొలంలో పడింది. సకాలంలో 108 వాహనం రాకపోవడంతో ఆటోలో క్షతగాత్రుని కర్నూలు ప్రభుత్వాస్పతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కాల్వబుగ్గలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



. పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త ;** మండలంలోని కాల్వబుగ్గ గ్రామంలో బండలాగుడు పోటీలను మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వృషభాల యజమానులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఇందులో పాణ్యం మండలానికి చెందిన భీరంబుల్స్ సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృసభాలు మొదటి స్థానంలో నిలవగా, రెండోస్థానంలో తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన రామచంద్రారెడ్డి వృసభాలు రెండోస్థానంలో నిలిచాయి. అలాగే మూడో స్థానంలో పాణ్యం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృషభాలు, నాలుగోస్థానంలో వైఎస్సార్ జిల్లాకు చెందిన భావనశ్రీ వృషభాలు, ఐదో స్థానంలో అనంతపురం జిల్లా చెలంకూరు గ్రామానికి చెందిన సుదర్శన్ వృషభాలు, ఆరో స్థానంలో ప్యాపిలి మండలం రంగాపురంకు చెందిన జూటూరు రామచంద్రారెడ్డి వృషభాలు నిలిచాయి. గెలుపొందిన వృషభాల యజమానులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రతియేటా వృషభాల బండలాగుడు పోటీలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

## బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సేవలు ప్రారంభం




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా జనరల్ మేనేజర్

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్, సిటి ఆన్లైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ (ఉల్కా టీవి) సౌజన్యంతో సంయుక్తంగా కొత్తగా ఇంటర్నెట్ ప్రొటోకాల్ టెలివిజన్ (ఐపిటివి) సేవలను ప్రారంభించారు. మంగళవారం శ్రీనివాసనగర్‌లో స్థానిక బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సర్వీసులను ఉల్కా టీవి ప్రతినిధులతో కలిసి కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి రమేష్ ప్రారంభించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఐపిటివి సర్వీసులు అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ప్రస్తుత ఎఫ్ టి టి హెచ్ వినియోగదారులతో పాటు కొత్తగా కనెక్షన్ తీసుకునే వారికి తమ ఫ్రాంఛైజీ (టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్)ల ద్వారా జిల్లా వ్యాప్తంగా అందిస్తామనారు. ఈఐపిటివి సేవల ద్వారా 600కు పైగా టీవి చానళ్లను వ్యాల్యుఅడెడ్ సర్వీసులుగా ప్రస్తుతం అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా 30 ఎంబిబిఎస్ నుంచి 300 ఎంబిబిఎస్ వరకు అత్యధిక స్పీడుతో ఇంటర్నెట్ సేవలుంటాయన్నారు. బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సర్వీసు ప్యాకేజీలు ఐపిటివి సర్వీసులు అన్ని ప్రముఖ తెలుగు ఉచితం మరియు పెయిడ్ చానల్స ఎస్డి,హెచ్డీ టెక్నాలజీతో వివిధ ప్యాక్‌ల రూపంలో లభ్యమవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేవలం రూ.399లకే ఇంటర్నెట్ మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ.449 నుండి భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా డిజీఎం ఎల్ సుధాకర్‌బాబు, డిజిఎం ఐఎఫ్‌ఏ రాజశేఖర్, రీజినల్ టెలికం ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ పి వి వి సత్యనారాయణ, యుఎల్‌కెప (ఉల్కా) టివి ప్రతినిధి రవికిరణ్, ఎజీఎంలు, ఎస్‌డిఈలు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందిపై మున్సిపల్ చైర్మన్ ఫైర్



**నందికొట్కూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** పట్టణంలోని మెప్మా కార్యాలయంలో అవినీతి మితిమీరి పోతున్నదని దీనిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం ఆయన మెప్మా కార్యాలయాన్ని సంధర్శించి పి.ఎం.సి. శాంతకుమారితో చర్చించారు. ఆర్.పి.లను ఇంటర్, డిగ్రీ చదివిన వారిని తీసుకోవాలని ఉన్న నిభంధనలు పాటించకుండ 8,9 చదివిన వారిని తీసుకోవడం ఏంటని, గ్రూపులకు లోన్ ఇచ్చే సమయంలో ఇష్టాను సారంగా అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాని, పి.డి.ఐ.బి., పి.ఎం.యుల చేతులు తడవకపోతే పొదుపు సంఘాలకు ఎస్.హెచ్.జి. మరియు టి.ఎల్.ఎఫ్ లోన్లు మంజూరు చేయడంలేదనే ఆరోపణలు మా దృష్టికి రావడం జరిగిందని, ఉద్యోగాలు చేస్తున్నారా రాజకీయం చేస్తున్నారా అంటూ త్వరలోనే అవినీతిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## దాడులు,బెదిరింపులకు తెగబడుతున్న వైసిపి

### - తెదేపా జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి



**ఆదోని,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి శ్రేణులు దాడులు,బెదిరింపులకు తెగబడుతుందని తెదేపా జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గన్నవరంలో టిడిపి కార్యాలయంపై వైసిపి వర్గీయుల దాడిని నాయకులతో కలిసి ఆయన ఖండించారు. ఈ సందర్భంగా భూపాల్‌చౌదరి మాట్లాడుతూ గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైసిపి వారిని వదిలేసి తెదేపా వారిని పోలీసులు అరెస్టు చేయడం దారుణం,దుర్మార్గమన్నారు. పోలీసులు స్వతంత్ర ప్రతిపత్తిని వదిలి అధికార వైసిపికి అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టలా మారుస్తున్న జగన్ ఆ మంటల్లో కాలిపోవడం ఖాయమన్నారు. వైసిపి ఉన్మాదులు అరాచకాలు చేస్తుంటే పోలీసులు లాఠీచార్జ్ చేయకుండ వైసిపి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండ చేశారన్నారు. పోలీస్ శాఖను మూసేశారా..?లేక వైసిపిలో విలీనం చేశారా..?అని ప్రశ్నించారు. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. గన్నవరంలో టిడిపి కార్యాలయంలో దాడికి పాల్పడితే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయరామ్,శేషిరెడ్డి,సజ్జద్ హుస్సేన్, అల్తాఫ్,గణేకల్ విరుపాక్షి,నాగేంద్రరెడ్డి,యల్లప్ప,విజయకుమార్, హుస్సేన్, సైదుల్లా,మాభాష,రామాంజి,ఈరన్న తదితరులున్నారు.

## మద్యం తాగొద్దన్నందుకు ఎస్ఐపై దాడికి యత్నం

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆరుబయట మద్యం తాగొద్దు అన్నందుకు ఎస్ఐ వెంకట సుబ్బయ్యపై మందు బాబులు దాడికి యత్నించిన సంఘటన సోమవారం జూపాడుబంగ్లాలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాత్రి 9 గంటల సమీపంలో కెజిరోడ్డుపై నడుచుకుంటూ వైఎస్ఆర్ విగ్రహం వరకు వెళ్లుతుండగా ఓ హోటల్ రేకుల షెడ్‌లో దర్జాగా జంగాల కాలనీకి చెందిన సుంకన్న,ఈశ్వరయ్యలు మద్యం సేవిస్తుండగా ఆయన కంటపడ్డారు. ఇది గమనించిన ఎస్ఐ వారిని మందలించి ఇండ్లకు వెళ్లడని చెప్పి ముందుకు వెళ్లిపోయారు. ఎస్ఐ తిరిగి వచ్చే సరికి మందు బాబులు వెళ్లిపోకుండా అక్కడే కూర్చొని మద్యం సేవిస్తుండడంతో ఎస్ఐ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా ఈశ్వరయ్య అనే వ్యక్తి ఎస్ఐ రెండు కాళ్లు పట్టుకుని కిందకు దొబ్బే ప్రయత్నం చేస్తుండగా సుంకన్న అందుకు సహకరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సంఘటన నుండి తెరుకుని ఎస్ఐ ఈశ్వరయ్య ఆదమరిచి పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్ఐపై దాడికి యత్నించిన వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో వారిద్దరు పరారైయారు.ఈ సంఘటనపై టి చానళ్లలో స్క్రోలింగ్ రావడంతో నంద్యాల జిల్లా ఎస్పి రాఘురామిరెడ్డి జిల్లా కేంద్రానికి రావాలని తమను పిలిచారని ఎస్ఐ వెంకటసుబ్బయ్య విలేకర్లకు తెలిపారు. ఈ సంఘనపై సుంకన్న,ఈశ్వరయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.